క్లుప్తంగా

పోలింగ్ కేంద్రాల తనిఖీ



నల్లగుట్టపల్లె పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న ఆర్డీఓ రంగస్వామి

రామాపురం : త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికలకు సంబంధించిన పోలింగ్ కేంద్రాలను బుధవారం జిల్లా ఆర్డీఓ రంగస్వామి తనిఖీ చేశారు. మండలంలోని సరస్వతిపల్లె, సుద్దమళ్ల పంచాయతీ ఓబుల్‌రెడ్డిగారిపల్లె, నీలకంఠ్రావుపేట, గోపగుడిపల్లె, గువ్వలచెరువు, నల్లగుట్టపల్లెల్లోని పోలింగ్ కేంద్రాలను ఆయన పరిశీలించారు. మాట్లాడుతూ కేంద్రాల వద్ద ఓటర్లకు అన్ని వసతులు కల్పించాలని వీఆర్‌ఓలకు సూచించారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో విద్యుత్, నీటి సమస్య లేకుండా చూడాలని తెలియజేశారు. ఆయనతోపాటు మండల డీటీ అరవింద్ కిషోర్, వీఆర్‌ఓలు, విఘ్నేష్, నరసింహులు, ఫాతిమా, సుబ్బారెడ్డి, హేమలత, ఈశ్వరయ్య, ఆయా గ్రామాల వీఆర్‌ఏలు పాల్గొన్నారు.

చాందిని బండ్లకు అనుమతి తప్పనిసరి



ఎస్ఐ ప్రసాద్‌రెడ్డి

రామాపురం : లక్కిరెడ్డిపల్లె శ్రీ అనంతపురం గంగమ్మ జాతర పురస్కరించుకుని అమ్మవారికి మొక్కుబడి ఉన్న భక్తులు ఏర్పాటు చేసే చాందిని బండ్లకు పోలీసుల అనుమతి తీసుకోవాలని రామాపురం ఎస్ఐ వి.ఎల్.ప్రసాద్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం పోలీస్‌స్టేషన్‌లో మాట్లాడుతూ ఈనెల 11, 12వ తేదీలలో గంగమ్మ జాతరను ప్రశాంతంగా జరుపుకునేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలన్నారు. చాందిని బండ్లు 10 అడుగులు కంటే ఎక్కువ ఎత్తు ఏర్పాటు చేయకూడదన్నారు. బండి వెంట అశ్లీల నృత్యాలు, ప్రదర్శనలు ఏర్పాటు చేయకూడదని, కేవలం సాంప్రదాయబద్ధంగా చాందిని బండ్లు ఏర్పాటు చేసుకొని అమ్మవారికి మొక్కుబడులను తీర్చుకోవాలన్నారు. చాందినిబండ్ల వద్ద బాణసంచా కాల్చేటప్పుడు జాగ్రత్తలు పాటించాలన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందు జాగ్రత్తలుగా చూసుకోవాలని తెలియజేశారు.

సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం



ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు

గాలివీడు : రాష్ట్రంలో ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పాలనను అందిస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మరోమారు ప్రజలు ఆశీర్వదించాలని లక్కిరెడ్డిపల్లె మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ నాగభూషన్‌రెడ్డి, సర్పంచ్ హరీష్‌కుమార్ రెడ్డి(నాని)లు కోరారు. గురువారం మండలంలోని ప్యారంపల్లె గ్రామం వడ్డెపల్లెలో ఎంపీ మిథున్‌రెడ్డి, ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డిలను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. దేశంలో ఏ రాష్ట్రంలోనూ లేని విధంగా సంక్షేమం, అభివృద్ధి రాష్ట్రంలో అమలు పరిచిన ఏకైక ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డేనని తెలియజేశారు. రానున్న ఎన్నికల్లో సంక్షేమ పాలన కోసం వైఎస్సార్‌సీపీ ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలన్నారు. కార్యక్రమంలో రమణారెడ్డి, పుల్లారెడ్డి, నాగమనిరెడ్డి, యోగాంజులురెడ్డి, పిచ్చయ్య, సుబ్బరాయుడు, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఓటు వజ్రాయుధం

రాయచోటి అర్బన్ : ప్రజాస్వామ్యంలో ఓటు వజ్రాయుధమని సిటిజన్స్ ఫర్ డెమోక్రసీ జాయింట్ సెక్రటరీ వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి, సాయి కళాశాల ఏడీ సుధాకర్‌రెడ్డిలు అన్నారు. బుధవారం పట్టణంలోని సాయి ఇంజనీరింగ్ కళాశాలలో ఓటు హక్కు వినియోగంపై కళాకారులపై కళాజాత కార్యక్రమం జరిగింది. సందర్భంగా లక్ష్మణరెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఓటు హక్కుని వినియోగించుకోవాలన్నారు. ప్రజాస్వామ్యంలో ఓటుకు ఉన్న విలువ మరే దానికి లేదని పేర్కొన్నారు. కళాశాల ఏడీ సుధాకర్‌రెడ్డి మాట్లాడుతూ ఐదేళ్లకు ఒక్కసారిగా వచ్చే ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ తప్పకుండా ఓటు హక్కును వినియోగించుకోవాలంటూ సూచించారు. ఈ సందర్భంగా రాజేష్ నేతృత్వంలోని కళాజాతా బృందం విద్యార్థులు ఓటు విలువను తెలియజేశారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బాలాజి, రోటరీక్లబ్ సభ్యుడు అష్రఫ్, అధ్యాపకులు, విద్యార్థు లు పాల్గొన్నారు.

నియామకం

చిట్వేలి : చిట్వేలి, పెనగలూరు మండలాలకు ప్రభుత్వం కేటాయించిన పశుసంవర్ధక సహాయకులు(ఆహాలు) ఆయా మండలాల్లో బాధ్యతలు చేపట్టినట్లు చిట్వేలి ప్రాంతీయ సహాయ సంచాలకులు కేడీ వరప్రసాద్ తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిట్వేలి మండలానికి 6 మంది, పెనగలూరు మండలానికి ఐదు మంది వారికి కేటాయించిన పరిధిల్లో క్రమం తప్పక క్షేత్రస్థాయి పర్యటనలు చేసి బాధ్యతలు తెలుసుకోవాలన్నారు. నాలుగు నెలల శిక్షణ నిమిత్తం బుధవారం వారు ప్రాంతీయ పశువైద్యశాల సహాయ సంచాలకులు కేడీ ప్రసాద్‌ను కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆహాలకు భవిష్యత్తు విధులు గురించి దిశానిర్దేశం చేశారు. అనంతరం నాలుగు నెలల శిక్షణలో ఇచ్చే అంశాలతో కూడిన పత్రాన్ని ఏడీ అందజేశారు.

ప్రజల వద్దకే పాలన ముఖ్యమంత్రి ధ్యేయం

నందలూరు(రాజంపేట) : ప్రజల వద్దకే పాలన అందించాలనే ధ్యేయంతో మన రాష్ట్రముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి గ్రామాలల్లో సచివాలయ వ్యవస్థ ఏర్పాటు చేశారని ఎమ్మెల్యే మేడా మల్లికార్జున రెడ్డి, జెడ్పీ చైర్మన్ ఆకేపాటి అమరనాథరెడ్డి, ఎంపీపీ విజయభాస్కర్ రెడ్డిలు అన్నారు. బుధవారం నాగిరెడ్డిపల్లి పంచాయతీ కుమ్మరపల్లి దారిలో నూతనంగా నిర్మించిన గ్రామ సచివాలయం – 3, రైతు భరోసా కేంద్రాన్ని వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సచివాలయ వ్యవస్థ ఆదర్శంగా నిలుస్తోందన్నారు. జనాభా ప్రతిపాదికన ప్రజా సేవే లక్ష్యంగా ఈ వ్యవస్థను ప్రభుత్వం తీసుకొచ్చిందన్నారు. సమస్యల పరిష్కార వేదికలుగా సచివాలయాలు నిలుస్తున్నాయన్నారు. దీంతో గ్రామాల్లోనే సమస్యలు పరిష్కారం కావాలన్న వైఎస్ జగన్ అనుకున్న లక్ష్యం నెరవేరిందన్నారు. సంక్షేమ పథకాలు అందాలంటే వచ్చే ఎన్నికలలో అత్యధిక మెజార్టీతో వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను గెలిపించి మళ్లీ ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌ను గెలిపించుకోవాలన్నారు. అనంతరం నాగిరెడ్డిపల్లి పంచాయతీలో కొత్తగా మంజూరైన 367 ఇళ్ల పట్టాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు సూర్యనారాయణ, మైనుద్దీన్, మండల పార్టీ అధ్యక్షుడు అన్నం నాగేంద్ర, వక్ఫ్ బోర్డ్ జిల్లా ప్రధాన కార్యదర్శి అమీర్, గొబ్బిళ్ల త్రినాథ్, ఉప సర్పంచ్ ఇబ్బు, కరిముల్లా ఖాన్, సోమిశెట్టి ప్రభాకర్, ఆకేపాటి జగదీశ్వర్ రెడ్డి, అరిగె మణి, అనాల మధు యాదవ్, మధురాజు, ఆకేపాటి రమేష్ రెడ్డి, అక్కిరెడ్డి మోహన్ రెడ్డి, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



కుమ్మరపల్లెలో ఆర్బీకేను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే మేడా, జెడ్పీ చైర్మన్ ఆకేపాటి, ఎంపీపీలు

గెద్దం జనార్దన్‌రెడ్డి చేసిన సేవలు మరువలేం

ఒంటిమిట్ట : మండల వైస్ ఎంపీపీ గెద్దం జనార్దన్ రెడ్డి వైఎస్సార్‌సీపీ పార్టీకి చేసిన సేవలు మరువలేమని ఎమ్మెల్యే మేడా మల్లికార్జున రెడ్డి, జెడ్పీ చైర్మన్ ఆకేపాటి అమరనాథరెడ్డి, పెన్నా సిమెంట్ అధినేత పెన్నా వేణుగోపాల్‌రెడ్డిలు అన్నారు. బుధవారం మండల పరిధిలోని మండపంపల్లె గ్రామంలో జరిగిన గెద్దం జనార్దన్‌రెడ్డి పెద్దకర్మ కార్యక్రమానికి వారు హాజరై నివాళి అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ జనార్దన్‌రెడ్డి వ్యక్తిత్వం చాలా గొప్పదని, మండలంలో నెలకొన్న సమస్యల పరిష్కారంలో ఆయన చూపిన చొరవ ప్రశంసనీయమని కొనియాడారు. ప్రస్తుతం ఆయన మన మధ్యలో లేకపోవడం బాధాకరమని, ఆయన హఠాన్మరణాన్ని ఇప్పటికీ జీర్ణించుకోలేకపోతున్నామన్నారు. కుటుంబానికి అన్ని విధాల అండగా ఉంటామని తెలియజేశారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



జనార్దన్‌రెడ్డి పెద్దకర్మలో పాల్గొన్న మేడా, ఆకేపాటిలు

రెండవ తలకోన.. గుండాలకోన



కొండల నడుమ పసుపుగుండం



కోనలో కొలువుదీరిన నీలకంఠేశ్వరుడు విరాట్టు

ఓబులవారిపల్లె : ప్రకృతి రమణీయలతో రెండవ తలకోనగా ప్రసిద్ధిగాంచిన క్షేత్రం గుండాలకోన. మండలంలోని వైకోట గ్రామానికి దక్షిణాన పదిహేను కిలోమీటర్ దూరంలో శేషాచల అటవీ ప్రాంతంలోని గుండాలకోనలో నీలకంఠేశ్వరుడు కొలువైయ్యాడు. అగస్త్య మహా ముని స్థాపించిన కోటి లింగాలలో 126వ శివలింగాన్ని ఇక్కడ ప్రతిష్ఠించినట్లు చరిత్ర చెబుతోంది. గుండాలకోనకు వెళ్లే మార్గంలోని ప్రకృతి అందాలు భక్తులను ఆకట్టుకుంటాయి. ఆలయానికి పైభాగంలో ఏడుగుండాలు ఉన్నాయి. ఇందులో చదునుగుండం, గిన్నిగుండం, బూడిదగుండం, పసుపుగుండం, స్నానగుండం, సామారాధనగుండం, మాదిగ గుండాలు ఉన్నాయి. ఇక్కడ భక్తులు స్నానాలు అచారించి దైవ దర్శనం చేసుకున్నట్లైతే రోగాలు తొలిగిపోతాయని, సంతాన భాగ్యం పొందుతారని భక్తుల విశ్వాసం. మహాశివరాత్రి ఉత్సవాలకు ఇక్కడికి జిల్లా నుంచే కాకుండా ఇతర రాష్ట్రాల నుంచి భక్తులు నీలకంఠేశ్వరుడిని దర్శించుకొని మొక్కులు తీర్చుకొంటారు. ఉత్సవాల కోసం వచ్చే భక్తులకు రాజంపేట ఆర్టీసీ డిపో రైల్వేకోడూరు, వై.కోట, రాజంపేటల నుంచి పలు సర్వీసులను నడపనుంది. ఈ క్షేత్రానికి చేరుకునే భక్తులకు దారి పొడవునా దాతలు భక్తులకు తాగునీరు, అన్నదాన కార్యక్రమాలు పెద్ద ఎత్తున నిర్వహిస్తారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని ఆలయ అధికారులు అన్ని జాగ్రత్త చర్యలను చేపట్టామని తెలియజేశారు.

అన్ని ఏర్పాట్లు పూర్తి

గుండాలకోనకు వచ్చే భక్తుల కోసం అన్ని ఏర్పాట్లు పూర్తి చేశాం. బస్సులు, వాహనాలు వెళ్లేందుకు మార్గం సిద్ధం చేశాం. ఆలయ ప్రాంగణంలో గుండాల వద్ద ఎటువంటి ప్రమాదాలు జరగకుండా భద్రతా చర్యలు తీసుకుంటున్నాం. శివరాత్రి రోజు వైకోట గ్రామంలో ఆలయ ప్రాంగణంలో వేలాది మంది భక్తులకు దాతలు అన్నదాన కార్యక్రమాలకు ఏర్పాట్లు చేశామన్నారు.

– మల్లెం ఈశ్వరయ్య, సర్పంచ్ వైకోట

వైద్య రంగంలో విప్లవాత్మక మార్పులు

- పొత్తుకూరుపల్లెలో వైఎస్సార్ విలేజ్ క్లినిక్‌ను ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్‌రెడ్డి

రామాపురం : జగన్ ప్రభుత్వం వైద్య రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకువస్తోందని ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్‌రెడ్డి బుధవారం మండలంలోని బండపల్లె గ్రామంలోని పొత్తుకూరుపల్లెలో విలేజ్ క్లినిక్ ప్రారంభంలో మాట్లాడుతూ గ్రామీణ ప్రజలకు పొత్తుకూరుపల్లెలోనే ప్రాథమిక వైద్య చికిత్సలు, వైద్య పరీక్షలకు అందుబాటులోకి తీసుకువచ్చిందన్నారు. విలేజ్ క్లినిక్‌లో అవుట్ పేషంట్ గది, ల్యాబోరేటరీ, ఫార్మసీ, వెయిటింగ్ రూం తదితర సౌకర్యాలు ఉన్నాయన్నారు. 12 రకాల వైద్య సేవలు అందించడంతోపాటు 14 రకాల వైద్య పరీక్షలకు తోడు 65 రకాల మందులు అందుబాటులో ఉంటాయన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీలు జనార్దన్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, కదిరన్న, మాజీ రెస్కో చైర్మన్ కృష్ణారెడ్డి, జెడ్పీటీసీ వెంకటరమణ, మార్కెట్ కమిటీ చైర్మన్ విశ్వనాథరెడ్డి, పోలు సుబ్బారెడ్డి, వైస్ ఎంపీపీ రవిశంకర్‌రెడ్డి, బాబు, సర్పంచ్ రవి, శంకర్‌రెడ్డి, సింగల్ విండో అధ్యక్షులు పెద్దిరెడ్డి, ఆదినారాయణరెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బసిరెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



విలేజ్ క్లినిక్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి

గ్రామాల్లో తాగునీటి సమస్యను పరిష్కరించండి

- గంగమ్మ జాతరను అన్ని శాఖలు సమన్వయంతో విజయవంతం చేయాలి
- సర్వసభ్య సమావేశంలో ఎంపీపీ మద్దిరేవుల సుదర్శన్ రెడ్డి

లక్కిరెడ్డిపల్లె : వేసవిని దృష్టిలో ఉంచుకొని తాగునీటి సమస్య ఉన్న గ్రామాలలో అధికారులు చొరవ చూపి సమస్యను పరిష్కరించాలని ఎంపీపీ మద్దిరేవుల సుదర్శన్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం స్థానిక ఎంపీడీఓ సభా భవనంలో ఏర్పాటు చేసిన మండల సమావేశానికి జెడ్పీటీసీ రమాదేవి, మార్కెట్ కమిటీ చైర్మన్ కర్నపు విశ్వనాథరెడ్డిలతో కలిసి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా శాఖల వారీగా సమస్యలపై ఆరా తీశారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా 2024 – 25కు సంబంధించి 300 ఎకరాల మామిడి మొక్కలు నాటుకోవడానికి మండల ప్లాన్‌ను సిద్ధం చేసినట్లు సభ్యులకు తెలియజేశారు. మండలంలోని రైతాంగానికి మంజూరైన రూ.1.95 కోట్ల ఇన్‌పుట్ సబ్సిడీ విడుదలపై సభ్యులు హర్షాతిరేకలు వ్యక్తం చేశారు. గంగమ్మ జాతర సందర్భంగా వైద్య సిబ్బంది అందుబాటులో ఉంటూ భక్తులకు వైద్య సేవలు అందించాలని సర్పంచ్ హరిజ సభా దృష్టికి తెచ్చారు. అలానే మండలంలోని పలు గ్రామాల్లో తాగునీటి ఎద్దడి ఉందని సమస్యను పరిష్కరించాలని సభ్యులు సభలో ప్రస్తావించారు. గంగ జాతర సమీపిస్తున్న నేపథ్యంలో నీటి కొరత ఉండకుండా చూడాలని వారు విజ్ఞప్తి చేశారు. పశువుల ఇన్సూరెన్స్ చేసే ప్రక్రియను పశు వైద్యాధికారులు, సిబ్బంది పూర్తి చేయాలని ఎంపీపీ ఆదేశించారు. సబ్సిడీ కింద ప్రభుత్వం అందజేసే యంత్రాలు, పనిముట్లను రైతులకు అందించేలా చూడాలన్నారు. పీఎం సూర్యఘర్ పథకం ద్వారా ప్రతి ఇంటిపై సోలార్‌ను ఏర్పాటు చేసుకోవడానికి దరఖాస్తులను కేంద్ర ప్రభుత్వం ఆహ్వానిస్తున్నట్లు ట్రాన్స్‌కో ఏఈ తెలిపారు. 10, 11, 12న జరగనున్న గంగ జాతరకు ఎక్కడా విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా చూడాలని ట్రాన్స్‌కో ఏఈకు సభ్యులు సూచించారు. ఉద్యానశాఖలో భాగంగా పూల మొక్కలు నాటుకొని నష్టపోయిన రైతులకు నష్టపరిహారం అందించడానికి నివేదికలు ప్రభుత్వానికి పంపించామని ఉద్యాన అధికారిణి నాగమణి తెలిపారు. కలెక్షన్ సెంటర్స్‌ను, కోల్డ్ రూమ్‌లను రైతులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో తహసీల్దార్ రంగస్వామి, ఎంపీడీఓ వెంకటరమణ రెడ్డి, వ్యవసాయశాఖ సలహామండలి సభ్యులు రవిరాజు, మండల ఉపాధ్యక్షులు రౌతు నాగలక్ష్మీ, కో–ఆప్షన్ సభ్యులు సయ్యద్ అమీర్, ప్రజాప్రతినిధులు, అన్ని శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎంపీపీ సుదర్శన్ రెడ్డి

ఘనంగా పుల్లయ్య స్వామి ఆరాధనోత్సవాలు

సిద్దవటం : మండలంలోని భాకరాపేట గ్రామ శివారులో వెలసిన జగద్గురు పుల్లయ్య స్వామి 28వ ఆరాధనోత్సవాలు బుధవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా స్వామివారికి పంచామృతాభిషేకం, నూతన వస్త్రాల అలంకరణ, రుద్ర పారాయణం వంటి పూజా కార్యాక్రమాలను వేద పండితుడు మధుసూదనశర్మ నిర్వహించారు. స్వామి వారి ఉత్సవమూర్తిని గ్రామంలో ఊరేగించారు. ఆర్టీసీ చైర్మన్ దుగ్గాయపల్లి మల్లికార్జునరెడ్డి సతీమణి సువర్ణ, మహిళా భక్తులు స్వామి వారిని దర్శించుకొని కాయాకర్పూరాలను సమర్పించి పూజలు చేశారు. అనంతరం తీర్థప్రసాదాలను స్వీకరించారు. వచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమానికి వైఎస్ఆర్‌సీపీ సిద్దవటం మండల ఇన్‌చార్జి మేడా మధుసూదన్‌రెడ్డి సహకరించారు. కార్యక్రమంలో వైఎస్ఆర్‌సీపీ మహిళా నాయకురాలు ఏకుల రాజేశ్వరిరెడ్డి, ఆలయ చైర్మన్ సంటెయ్య, సభ్యుడు కె.ఈశ్వరయ్య, వైఎస్ఆర్‌సీపీ నాయకులు కె.వి.సుబ్బయ్య, తుర్రా ప్రతాప్, నాగం నరసింహారెడ్డి, రావుల సుబ్బారెడ్డి, ప్రదీప్‌కుమార్, దిలీప్, స్థానికులు, భక్తులు పాల్గొన్నారు.



పూజల్లో పాల్గొన్న ఆర్టీసీ చైర్మన్ మల్లికార్జునరెడ్డి సతీమణి సువర్ణ

పది విద్యార్థులకు వీడ్కోలు



మాట్లాడుతున్న హెచ్ఎం నీలకంఠేశ్వరరాజు

పెనగలూరు (ఓబులవారిపల్లె): మండలంలోని నల్లపరెడ్డిపల్లి హైస్కూల్‌లో బుధవారం పదో తరగతి విద్యార్థులకు వీడ్కోలు సభ ఘనంగా నిర్వహించారు. ఈ సభలో ప్రధానోపాధ్యాయుడు నీలకంఠేశ్వరరాజు మాట్లాడుతూ ఇష్టపడి చదివితే విద్యార్థులు ఉన్నత శిఖరాలు అధిరోహించవచ్చని వారు తెలిపారు. విద్యార్థులు పరీక్షలు రాసేటప్పుడు భయాందోళనకు గురి కాకుండా ప్రశాంతంగా రాయాలన్నారు. పదిలో మంచి మార్కులు సాధిస్తే భవిష్యత్తు ఉంటుందన్నారు. పలువురు ఉపాధ్యాయులు విద్యార్థులనుద్దేశించి ప్రసంగించారు. కార్యక్రమంలో హైస్కూల్ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. కాగా మరో కార్యక్రమంలో 2003 – 2004 విద్యా సంవత్సరానికి చెందిన పదో తరగతి పూర్వ విద్యార్థులు పాఠశాలకు జిరాక్స్ మిషన్‌ను అందజేశారు.

విశిష్టం.. నిత్యపూజ స్వామి క్షేత్రం

సిద్దవటం : లంకమల్ల అభయారణ్యంలో వెలసిన శ్రీ నిత్యపూజస్వామి ఆలయం భక్తుల కొంగుబంగారంగా విరాజిల్లుతోంది. సిద్దవటం మండలంలోని వంతాటిపల్లె గ్రామానికి 13 కిలోమీటర్ల దూరంలోని లంకమల్ల అభయారణ్యంలో 600 సంవత్సరాల కిందట ఉద్భవలింగం వెలసినట్లు ప్రచారం. ఈ ఉద్భవ లింగానికి ప్రతి నిత్యం సమీప కొలనులో అక్కదేవతలు స్నానాలు చేసి ఎంతో పవిత్రంగా పూజలు నిర్వహించేవారని ప్రతీతి. 16వ శతాబ్దంలో పెన్నానది ఒడ్డున ఉన్న మూలపల్లె గ్రామానికి చెందిన అయ్యావారురెడ్డి అనే బాలుడి గోవుల మందలో నుంచి ఒక గోవు అదృశ్యమై నిత్యపూజ స్వామి వెలసిన చోటుకు వెళ్లి పాలు ఇచ్చి వచ్చేది. అదృశ్యమైన ఆవును అయ్యావారురెడ్డి చూసి.. మరుసటి రోజు ఆ ఆవును వెంబడించాడు. దీంతో ఉద్భవ లింగం ఉన్న చోటును కనుగొని పూజలు చేశాడు. తదనంతరం పరమేశ్వరుడు అయ్యావారురెడ్డి నాలుకపై భీజాక్షరాలు రాసి భక్తునిగా చేసుకున్నారు. మహాశివరాత్రి పర్వదినాన, కార్తీక మాసాల్లో నిత్యం స్వామికి వైభవంగా పూజా కార్యక్రమాలు జరుగుతాయి. ఈ పూజలు జరిగిన మరుసటి రోజే మూలపల్లె గ్రామంలో అయ్యావారు రెడ్డి స్వామి తిరునాల నిర్వహిస్తుండటం ఆనవాయితీగా వస్తోంది.



శ్రీనిత్యపూజ స్వామి మూలవిరాట్

7 నుంచి మహాశివరాత్రి ఉత్సవాలు

శ్రీ నిత్యపూజ స్వామి ఆలయంలో ఈనెల 7వ తేదీ నుంచి 9వ తేదీ వరకు మహాశివరాత్రి ఉత్సవాలు నిర్వహించనున్నారు. ఉత్సవాల్లో భాగంగా స్వామి వారిని దర్శించుకునేందుకు వైఎస్ఆర్ జిల్లా నుంచే కాకుండా ఇతర జిల్లాల నుంచి భక్తులు వస్తుంటారు. అలానే పండుగ రోజు వైభవంగా స్వామి వారి కల్యాణాన్ని జరుపనున్నారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని ఆలయ, రెవెన్యూ, పోలీసు తదితర శాఖల అధికారులు ఉత్సవాలకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు.

నేడు ఎమ్మెల్యే పర్యటన

ఓబులవారిపల్లె : మండలంలో ప్రభుత్వ విప్ కొరముట్ల శ్రీనివాసులు నేడు (గురువారం) పర్యటించన్నట్లు తహసీల్దార్ శేషగిరిరావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. స్థానిక ఎంపీడీఓ సభా భవనంలో మండలంలోని జగనన్న కాలనీలో లబ్ధిదారులు ఇంటి పట్టాల రిజిస్ట్రేషన్ పత్రాల పంపిణీ కార్యక్రమానికి ప్రభుత్వ విప్ కొరముట్ల శ్రీనివాసులు, ఏపీటీడీసీ డైరెక్టర్ సాయికిషోర్‌రెడ్డి పాల్గొంటారని పేర్కొన్నారు. అధికారులు సచివాలయ సిబ్బంది ప్రజాప్రతినిధులు హాజరుకావాలని కోరారు.

బస్‌షెల్టర్ ప్రారంభం నేడు

రామాపురం : మండల కేంద్రంలో జాతీయ రహదారిపై రూ. 18 లక్షల వ్యయంతో నిర్మించిన బస్ షెల్టర్‌ను రాయచోటి ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్‌రెడ్డి ప్రారంభిస్తున్నట్లు గుత్తేదారు సత్యయాదవ్, అధికారులు పేర్కొన్నారు. బస్ షెల్టర్‌లో ప్రయాణీకుల సౌకర్యార్థం వేచివుండేందుకు స్థలంతోపాటు మరుగుదొడ్లను అందుబాటులోకి తెచ్చారు. కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొంటారని వారు తెలిపారు.

కార్మికులకు అండగా వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం

రైల్వేకోడూరు అర్బన్ : రాష్ట్రంలోని కార్మికులకు వైఎస్సార్ సిపి ప్రభుత్వం, ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అండగా ఉన్నారని బుధవారం ప్రభుత్వవిప్ కొరముట్ల శ్రీనివాసులు తెలిపారు. పట్టణంలోని ఆటో యూనియన్ సభ్యులు, నాయకులతో ఆయన ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని అన్ని వర్గాల కార్మికుల కుటుంబాలకు అండగా ఉండటానికే సీఎం వైఎస్ జగన్ అనేక సంక్షేమ పథకాలు అందించారన్నారు. అలాగే ఆటో డ్రైవర్లు, ఓనర్లకు జగనన్న ప్రతి ఏటా ఆటోల రిపేర్లకు రూ.10 వేలు నగదు అందిస్తున్నారన్నారు. భవిష్యత్తులో ఆటో కార్మికులకు అండగా నిలిచి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీనిచ్చారు. అనంతరం ఆటో కార్మికులు ప్రభుత్వవిప్ కొరముట్లను సన్మానించారు. అనంతరం బుడుగుంటపల్లి పంచాయతీ రైల్వేస్టేషన్ వద్ద రూ. 10 కోట్ల నిధులతో నిర్మిస్తున్న రైల్వే అండర్ బ్రిడ్జి పనులను ప్రభుత్వవిప్ కొరముట్ల శ్రీనివాసులు నాయకులు, అధికారులతో కలిసి పరిశీలించారు. ఆయా కార్యక్రమాల్లో వ్యవసాయ సలహా మండలి చైర్మన్ పంజం సుకుమార్ రెడ్డి, వైస్ ఎంపీపీ రామిరెడ్డి ధ్వజారెడ్డి, సర్పంచ్ చంద్రశేఖర్, ఉప సర్పంచ్ శివసాయి, రైల్వే బోర్డు మెంబర్ భరత్‌కుమార్‌రెడ్డి, సీహెచ్ రమేష్, లీగల్ అడ్వైజర్ సురేష్‌బాబు, నాయకులు, అధికారులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న విప్ కొరముట్ల

పేదల సొంతింటి కలను సీఎం నెరవేర్చారు

రామాపురం : పేదల సొంతింటి కలను సీఎం జగన్ నెరవేర్చారని మాజీ ఎమ్మెల్యే గడికోట మోహన్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం మండలంలోని ఎంపీడీఓ కార్యాలయ ఆవరణంలో జరిగిన జగనన్న కాలనీ ఇంటి పట్టాల రిజిస్ట్రేషన్ పత్రాల పంపిణీలో మాజీ ఎంపీపీ జనార్దన్‌రెడ్డితో కలిసి పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ మండలంలో సీఎం వైఎస్ జగన్ ప్రభుత్వంలో పేదల కోసం జగనన్న కాలనీలలో పక్కా గృహాలు మంజూరు కావడం సంతోషదాయకమన్నారు. జగనన్న కాలనీలో అన్ని రకాల మౌలిక వసతులు కల్పించి ఆదర్శ కాలనీగా తీర్చిదిద్దుతామన్నారు. అనంతరం 183 లబ్ధిదారులకు ఇంటి పట్టాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ రవిశంకర్‌రెడ్డి, సింగల్‌విండో అధ్యక్షులు పెద్దిరెడ్డి, సర్పంచ్ నాగభూషన్‌రెడ్డి, వెంకట్రామిరెడ్డి, సూరం వెంకటసుబ్బారెడ్డి, శ్రీధర్‌రెడ్డి, ఎంపీటీసీ బాబు, శివయ్య తదితరులు పాల్గొన్నారు.



లబ్ధిదారులకు ఇంటి రిజిస్ట్రేషన్ పత్రాలను అందిస్తున్న మాజీ ఎమ్మెల్యే మోహన్‌రెడ్డి

పాఠశాలల అభివృద్ధితో విద్యా ప్రమాణాలు పెంపు

పెనగలూరు(ఓబులవారిపల్లె) : ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తూ, పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు పెంచుతోందని ఎంఈఓ గిరి వరదయ్య అన్నారు. బుధవారం మండలంలోని కట్టావారిపల్లె గ్రామం మల్లాలమ్మ దిన్నె ఎస్టీ కాలనీలో రూ.40 లక్షల సర్వశిక్ష అభియాన్ నిధులతో నిర్మించిన ప్రాథమిక పాఠశాలను ఆయన ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం విద్యాభివృద్ధికి దోహదం చేస్తోందని, విద్యార్థులు కష్టపడి చదివి మంచి మార్కులు సాధించాలన్నారు. విద్యార్థుల భవిష్యత్తుకు బాటలు వేయడమే ప్రభుత్వ సంకల్పమని, ఇందుకోసం ఉపాధ్యాయులు ప్రణాళికలు రూపొందించి విద్యార్థులకు అర్థమయ్యే విధంగా బోధనలు చేయాలని కోరారు. కాగా గతంలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమానికి ఎమ్మెల్యే, ఏపీఎస్ఎస్‌డీసీ చైర్మన్‌లకు గ్రామస్తులు సమస్యలు తెలియజేయగా వారు సమస్యలను అప్పటి కలెక్టర్ గిరీషా పీఎస్ దృష్టికి తీసుకెళ్లి ఏపీఎండీసీ నిధులతో గ్రామంలో రోడ్లు, రెండు మంచి నీటి ప్లాంట్‌లను ఏర్పాటు చేయించారు. తమ గ్రామంలో అభివృద్ధి పనులు జరగడంపై గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఇంజనీరింగ్ అసిస్టెంట్ సందీప్, వెల్ఫేర్ అసిస్టెంట్ లలిత్‌కుమార్, అకౌంటెంట్ శివరామరాజు, సీఆర్ ఎంటీ బాదుషా, స్థానికులు పాల్గొన్నారు.

బైకును ఢీ కొన్న లారీ

ఒంటిమిట్ట : మండల కేంద్రంలోని షాదీఖానా ఎదుట ఉన్న కడప – చెన్నై జాతీయ రహదారిపై బుధవారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో బైకును లారీ ఢీ కొట్టడంతో స్కూటర్‌పై ఉన్న పోలయ్య(45)కు స్వల్ప గాయాలయ్యాయి. స్థానికుల వివరాల మేరకు నందలూరు మండలం, కుమ్మరపల్లి గ్రామానికి చెందిన పోలయ్య తన సొంత పనుల నిమిత్తం బైక్‌లో కడపకు వెళ్తున్న సమయంలో ఒంటిమిట్ట షాదీఖానా వద్దకు రాగానే కడప వైపు నుంచి వస్తున్న లారీ ఢీ కొట్టింది. దీంతో బైకు బోల్తాపడి స్కూటరిస్టు పోలయ్యకు స్వల్ప గాయాలయ్యాయి. ప్రథమ చికిత్స అనంతరం పోలయ్యను మెరుగైన చికిత్స కోసం 108 సాయంతో కడప రిమ్స్‌కు తరలించారు.



రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ పోలయ్య

అమ్మవారికి సుమంగళి పూజ



సుమంగళి పూజలు నిర్వహిస్తున్న అర్చకుడు

రాయచోటి టౌన్ : భద్రకాళి అమ్మవారికి సుమంగళి పూజ అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. బ్రహ్మోత్సవాలలో భాగంగా బుధవారం రాత్రి ఆలయ పాలకమండలి, ఈఓల ఆధ్వర్యంలో అమ్మవారికి వేదపండితులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అమ్మవారిని, స్వామి వారిని అలంకరించి సుమంగళి పూజల నిర్వహించారు. అనంతరం అమ్మవారికి అలంకరించిన గాజులు, పసుపు, కుంకుమ, పసుపుతాడు వంటివి భక్తులకు అందజేశారు.

రైతుల ముంగిటకే ప్రభుత్వ సేవలు

లక్కిరెడ్డిపల్లె : సీఎం వైఎస్ జగన్ ప్రభుత్వం రైతు ముంగిటకే ప్రభుత్వ సేవలు అందిస్తోందని ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి అన్నారు. బుధవారం లక్కిరెడ్డిపల్లె మండలం అనంతపురం గ్రామం చౌటపల్లెలో నూతన వైఎస్సార్ రైతు భరోసా కేంద్రం ప్రారంభంలో ఎంపీపీ సుదర్శన్ రెడ్డి, మాజీ ఎంపీపీ రెడ్డయ్య, స్థానిక సర్పంచ్‌లు వెంకటనారాయణ రెడ్డి, గడ్డం కళ్యాణి ప్రభాకర్ రెడ్డిలతో కలిసి ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అన్ని వర్గాల అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా ముందుకు వెళ్తున్నారన్నారు. ఇందులో భాగంగా గ్రామాలలో రైతుల ముంగిటకు ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను అందించేందుకు వీలుగా రైతు భరోసా కేంద్రాలను ప్రారంభించామన్నారు. కార్యక్రమంలో ఏఓ రమేష్ బాబురావు, గంగమ్మ ఆలయ చైర్మన్ మురికినాటి రెడ్డయ్య, నాయకులు జి.జనార్దన్ రెడ్డి, సామాల నరసింహారెడ్డి, ఉప సర్పంచ్‌లు రాజబాబు, రాజారెడ్డి పాల్గొన్నారు.

బీఐఎస్ హాల్‌మార్క్ వస్తువులనే కొనండి

రాయచోటి అర్బన్ : ప్రజావసరాల కోసం బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ (బీఐఎస్) హాల్‌మార్క్ ఉన్న వస్తువులను మాత్రమే కొనుగోలు చేయాలని ఏపీఎస్ఐఆర్డీ ట్రైనర్ చైతన్య సూచించారు. గత 2 రోజులుగా స్థానిక ఎంపీడీఓ సభా భవనంలో బీఐఎస్ హాల్‌మార్క్ వస్తువుల కొనుగోలుపై నిర్వహిస్తున్న శిక్షణా కార్యక్రమం 3వ రోజూ కొనసాగింది. బుధవారం జిల్లాలోని వివిధ మండలాలకు చెందిన అధికారులకు శిక్షణా ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఐఎస్ హాల్‌మార్క్ ఉన్న వస్తువులపై అవగాహన పెంచుకోవాలన్నారు. గ్రామ పంచాతీలలో ప్రజావసరాల కోసం కొనుగోలు చేసే వస్తువులు తప్పనిసరిగా బీఐఎస్ హాల్‌మార్క్ ఉండేలా చూసుకోవాలన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర అబ్జర్వర్‌లు రాంబాబు, రమేష్, రాజంపేట, మదనపల్లె డివిజన్‌ల పంచాయతీ అధికారులతోపాటు సర్పంచులు, కార్యదర్శులు పాల్గొన్నారు.

ప్రచారంలో వైఎస్సార్‌సీపీ నేతలు

రాయచోటి : రాయచోటి పట్టణాన్ని మరింత అభివృద్ధి చేసుకోవాలంటే ఫ్యాన్ గుర్తుకు ఓటువేసి ఎమ్మెల్యే, ఎంపీపీ అభ్యర్థులను గెలిపించాలని రాయచోటి మున్సిపల్ చైర్మన్ ఫయాజ్ బాషా కోరారు. బుధవారం రాయచోటిలో పట్టణ వైఎస్సార్‌సీపీ అధ్యక్షులు రియాజుర్ రెహమాన్, వైస్ చైర్మన్ ఫయజూర్ రెహ్మాన్ ఆయా వార్డుల కౌన్సిలర్లతో కలిసి ఫయాజ్ బాషా వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీకాంత్ రెడ్డి, ఎంపీ అభ్యర్థి మిథున్ రెడ్డిలకు మద్దతుగా 29, 30, 31వ వార్డులలో ప్రచారం చేశారు.